"కమిటోల్లందరొచ్చిసి నట్టిగేనా!"- అప్పయ్య ఆడ గొర్రెలా నేలచూపులు చూస్తూ అడిగాడు.

"ఆ! మాం వొచ్చిసి నావరప్పయ్యా"-

"అయితే యినండి. మడిసి మడిసికీ బొట్టెట్టి సెప్పడానికి నా కాత్తల టైము నేదు"- అప్పయ్య గొంతు సవరించుకునేందు కోమారు గొర్రెలా సకి లించాడు.

"యిపాలిదవరా వచ్చోరం వడి నాది. వచ్చోరం వచిమీదేవ్వోరం. ముక్కుగోరవూ అంతే! వచ్చిందేవికి పూజ్జేత్తారు"- భక్తి తన్మయత్వం వలన కాబోలు, అప్పయ్యకు కను రెప్పలు అప్రయత్నంగా మూతలు పడ్డాయి.

"అయితేటి పేద్దారవి"- మందలో ఓ గొర్రె అవహనంగా అరిచింది.

"మరేట్నేదు. దవరా కెయ్యివాల్సివ పోతులు మంగలోరం ఏచెద్దాం. తరోత రెండ్రోజులూ చెలవే కదా, యింటికాడ చుబ్బరంగుండొచ్చు." - అప్పయ్య కను రెప్పలు తెరిచాడు.

"దానికేటి అవాగే పేద్దాం!" - ఇందాకటి గొర్రె అంగీకారాన్ని తెలిపింది. మిగిలినవి తలలూపాయి. ఒక్కడు మాత్రం మంద నుండి తప్పిపోయిన పిల్ల గొర్రెలా బెదురు బెదురుగా అరిచాడు.

"యిది నా కిట్టం నేదు. నాం దీని కొప్పుకోను"-

"ఎవుడాడు? వొప్పుకోనంటన్నాడు" - బరిలో పీట చెక్క దెబ్బ తిని, మారు పోటుకు తయారై ముందు కాల్లెత్తి వెను కటి కాల్లమీద నిలుచున్న పోట్టేల్లా, పాదా లెత్తి ముని వేల్ల మీద నిల్చుని మందలోకి చూసాడు. అప్పయ్య పొట్టివాడు కావడం వల్ల పాదాలెత్తి ముని వేల్ల మీద నిల్చున్నా మందలో ఆమాట అన్నదెవరో అప్పయ్య కు కనబడలేదు.

"నానే, వొప్పుకోనంటన్నాను"- అక్కడు చేరుకున్న వారికి పిల్లగొర్రె




పొట్టేల్తో సంయత్తమాడుతున్నట్లుగా అని పించింది.

"కిందటేడూ అంతే, దవరా చక్రోరం పడినాదీ, పైగా గాందీ మాత్మడి పుట్టి్నోజయిపోనాదీ, జీవ యింస సెయ్యకూడదని సెప్పి మంగలో రనే యాల్లేయించినారు"-

"అవునయితేటయిపోనాది"-

"ఏటయిపోనాదా! మూడోరాలైన తిరగనేదు. మునలయ్య గోడు కొత్తమిసిని పల్ల సెక్రాల సందుల యిరుక్కుపోనాడు. రగతం కక్కీసి వున్నపాట్న సచ్చిపడి పోనాడు. కొత్త మిసిమికి దవరానాడు రగతం మరకంటనేదు. కోపమెచ్చి మున లయ్యని కరకర నమిలీసింది"-

పిల్ల గొర్రె మాటలు మిగిలిన వారి బుర్రల్లో అనుమానాన్ని, ఆలోచననీ రేకెత్తించాయి. కొందరు అడ్డంగా, కొందరు నిలువుగా తలలాడించారు. వారికి తెలుసు, అప్పయ్య దొరగారి మని

షని. అప్పయ్య ఏం సమాధానం చెబు తాడోనని ఉత్కంఠతో చూస్తున్నారు. అప్పయ్య పరిస్థితి గమనించాడు.

కొన్ని క్షణాలు నిశ్శబ్దం. నిశ్శబ్దాన్ని భంగ పరుస్తూ కంపెనీ సైరను 'కుంయ్' మని అరిచింది. ఆ అరుపువిని, అల్లనల్లన కంపెనీ కాంపౌండ్‌లో అలవోకగా తిరు గుతూ అటో గడ్డి దుబ్బు, యిటో ఆకు చిగురూ మునిపంట కొరుకుతూన్న గొర్రె పోతులు బెదిరి, గుండెలు జారి పోయేలా పరువిడి, అప్పయ్య చుట్టూ మూగి వున్న మేస్త్రీల వద్దకు చేరాయి.

"కరమకాలి ఆయువు నిండి పోయి నోడికీ, దవరా ఏట్లకీ ముడెతావేట్రా? ఏటి సెయ్యాలో, ఏటి సెయ్యకూడదో మాకెరికే. మంగొలోరం యాల్లెయ్య నానికి కమిటోల్లు వొప్పుకున్న రంతే!"- అప్పయ్య మరో మాటకు అవకాశం యివ్వకుండా, నిష్క్రమించాడు.

* * *

"చూడ దొరా! తవరు పిలిసినారని సెప్పి తెల్లోరే కవురెట్టినా" అప్పయ్య పిల్ల గొర్రెను ముందుకు నెడుతూ చెప్పాడు.

దొర పిల్ల గొర్రెను ఎగాదిగా చూశాడు.

పిల్ల గొర్రెకు సింహంగుహలో దూరి నట్లుంది. ప్రాణాలు బిగబెట్టి, భయం భయంగా దొరవైపు చూశాడు. ఆశ్చర్యం! పిల్లగొర్రెకు దొరగారు సింహంలా కన బడలేదు. కట్టు మేపులో క్రొవ్వెక్కి పోయి, తెగబలిసున్న గొర్రె పోతులా కనిపించాడు.

గొర్రె పోతు కొమ్ముల్లా వంపులు తిరిగి చెవుల మీదకు పడుతు న్నజుట్టును ఎగ్రదోస్తూ దొరగారడిగారు-

"ఏట్రా! ఏటేటో పేల్తన్నావట,"

పిల్ల గొర్రె యీసారు మరీ ఆశ్చర్య పడ్డాడు- "దొరేటి? పదూకున్నోడు గదా! మరినాటి బాసల మాట్టాడత న్నాడేటి?"- అనుకున్నాడు.

"నానేటీ పేల్లేదు దొరా!"-

"నీవేటేటి పేల్తన్నావంతా నాకెరి కేట్రా! దవరాకి యాల్లేత్తాడట. మొన గోడు బయల్దేర్నాడు. ఆచల్నీ కెరికిరా? రూలు పెకోరం ధవరాలకి కంపెనీల యాల్లెయ్యకూడదు. గవున్నమెంటోల్ల వలొప్పుకోరు. దురగతల్లికి దవరానాడు పసుపు కుంకాల్తో పూజ్జేయాల, అంతే గానీ గొర్లు బలిచ్చి జీవయింస సెయ్య కూడదు"- గొర్రెలా నవ్వుతూ చెప్పాడు దొర.

"దురగమ్మకి గ్గావోతే మరీ యాల్నెం దుకు దొరా!"

దొర గారికి ఏం చెప్పాలో తోచక తిక మక పడ్డారు. అప్పయ్యకు మాత్రం పిల్ల గొర్రె ప్రశ్నకి పీకల్దాకా కోపం వచ్చింది.

"సొప్పదంటు పెశ్నేసేకు దొరే! నీ కయన్నీ అనోచరం. దొరగోరు సెప్పారు. దవరా నచ్చోరం పడ్డాదీ, ఆ రోజు యాల్లెయ్య కండ్రా, మంగలోరం ఏసు కోండ్రాని, అంతే"- అప్పయ్య కోపంగా చెప్పాడు.

పిల్ల గొర్రె అప్పయ్య వైపు అను మానంగా చూశాడు.

"ఏట్రా? ఏటనాగ సూత్తన్నావ్! మల్లీ యీపాలి కనవా మేస్త్రీల కాడ నీ కిట్ట వొచ్చినట్టు పేలు ఏటవుద్దో సూద్దూ గాని"-

"ఏటవుద్దీ"- పిల్ల గొర్రె తమ కంగా అడిగాడు.

"అప్పయ్యా! ఆడు దవరాకే యాల్లెయ్యనీరా. రూలుకి ఎతిరేకంగా

దనరా వాడు జీవయించ పేపేవాడని కాగితం యిచ్చి యింటికి పంపేత్తే రోగం కుదిరిపోతాది. తరోత గొర్లే పెంచుకుం టాడో, గోల్లు కొరుక్కోమంటాడో మనకేటి''- దొరగారు చల్లగా నవ్వుతూ చెప్పేరు.

పిల్ల గొర్రెకు అప్పు దర్థమైంది- "పదివిన పదువు దొర ఆలోపన్నీ బుర్రనీ, బాసనీ ఏమాతరం మారపలేక పోయిందని''

* * *

"అయితేటి మంగలోరనే యాట్లేసీ సివార్రేటా''- బకెట్ నిండా పిల్ల గొర్రె తెచ్చిన కండబారి వున్న పట్టల వంక లొట్ట లేసుకుంటూ మూస్తూ, దొర అమాయకత్వం నటిస్తూ అడిగాడు.

అప్పయ్య ఖాళీ బకెట్ పిల్ల గొర్రె కందిస్తూ నవ్వుతూ అడిగాడు. పిల్ల గొర్రె సమాధానం చెప్పలేదు.

"మూడు! కనవా మేపిర్లకి పెప్పు, దనరాకి దొరగోరు, అమ్మగోరూ వాచ్చి పోయింగ దురగమ్మకి పూజ్జేత్తారని''-

పిల్ల గొర్రె అలాగే అన్నట్లు తల వూపాడు.

"మరినే వెల్తావ్రా! అప్పయ్యా!'' పిల్ల గొర్రె పెదవి విప్పాడు.

"ఎల్లెల్లు. యికాడికే నీ కాలీసం అయిపోనాది, గానొరె సిన్నోడా, ఎల్లే ముందు నొక మాట''-

పిల్ల గొర్రె ఏమిటన్నట్లు మూసాడు.

అప్పయ్య అటు యిటూ మూసి, వరండాలో ఎవరూ లేరని నిర్ధారించు

వారం వారం

<u>బైబిల్ కథలు</u>

<u>ఏ తెలుగు పత్రికా</u>

<u>ఇప్పటి వరకూ ప్రవేశపెట్టని శీర్షిక!</u>

పూర్తి వివరాలు వచ్చే సంచికలో...

"ఎయ్యికపోతే అల్తరనేటి దొరా!''- అప్పయ్య దొర వెనకే వచ్చి, పిల్ల గొర్రె అందించిన బకెట్‌ను అందుకుంటూ యింట్లోకి నడిచాడు. దొర అప్పయ్య వెనకే వెళ్ళాడు, గొర్రె కొమ్ముల్లా వంపులు తిరిగి చెవుల మీద పడుతూన్న జుత్తును ఎగ్రదోసుకుంటూ.

పిల్ల గొర్రె ఒక్కడే వరండాలో గోడల వంక మూస్తూ నిల్చున్నాడు. అతడికి మనసు మనసులో లేదు.....

"నీ పేరు సెప్పి దనరాకెయ్యినోల్సిన యాట్లు యిరోజేస్సినావు! నానొప్పు కోనంటే దొర కాగితనిచ్చి యింటికి పంపేత్తానన్నాడు. తల్లీ... దురగ తల్లీ... సెమించు. యిపుద్నాకరదమైనాది. నీకు పసుపు కుంకాలు సాలు, పేతులెత్తి మూపు నిలిపి మాం మొక్కుకున్న మొక్కు సాలు. నీ పేర్సెప్పి గొర్రెల్ని తిన్నోల్లం మామే! మరైతే యిల్లా... యీ దొర్లు గొర్రెల్తోపాటు మదుసుల్నీ తినెత్తారు...''

"ఎట్రా? ఏటాలోసిత్తన్నావ్''- కుని-

"ఏవుల్తోటి సెప్పనా! సెప్పనంటే నీకో సంగతి సెప్తాను''-

పిల్ల గొర్రెకుతూహలంగా మూసాడు.

"దొరగారింటి కాడ ఆడోల్లు అంటే అమ్మగోరు, అమ్మాయిగోరూ నోరానికి రెండ్రోజులు అంటే మంగలోరం, బుదోరాలే నీసు తింటార్రా. కనవా రోజులు నీసు ముట్టు. అందుకే దనరా ఏ రోజు పడ్నా మనం మాతరం సెతీసారీ మంగలోరనే యాట్లేత్తాం''- అప్పయ్య చెప్పడం ముగించి కిసుక్కున నవ్వాడు.

<u>యూత్ స్టోరీ</u>

కాలేజిలో చదివే

యువతీ యువకులకు

ప్రత్యేకం

వివరాలు వచ్చేసంచికలో..

<u>అమ్మాయిల ప్రశ్నలు—</u>

<u>అబ్బాయిల సమాధానాలు!</u>

ఈ శీర్షికన కాజ హనిత - ఏలూరు పంపిన "నేను అందమైన అమ్మాయిని. నా అడ్రసు కనుక్కోండి' అని ఓ కొంటెపిల్ల ఫోన్ చేస్తే'' అనే ప్రశ్నకి ఈ క్రింది జవాబుల్ని ఎంపికచేశాము. వీటిలో అత్యుత్తమంగా భావించిన జవాబుకి బహుమతిని పంపే ఏర్పాటు చేస్తున్నాం.

ఈ శీర్షికకి కూడా అసంఖ్యాకంగా జవాబులు పంపి విజయ వంతం చేసిన పాఠకులకు మా అభినందనలు.

* జవాబులు పంపేవారు తప్పనిసరిగా ఫోటో జతచేయాలి. అలా జత చేయని జవాబుల్ని పరిశీలించే ప్రసక్తి లేదని మరోసారి గుర్తుచేస్తున్నాము.

ఆసక్తికరమైన జవాబులు పంపిన పాఠకులకి కూడా వారు వూహించని బహుమతిని పంపుతున్నాము.




బహుమతి జవాబు

'వెన్నెల్లో ఆడపిల్లని'

విజేత

పి.చంద్రశేఖర్: మాదారం



రాంగ్ నెంబర్.
డయల్
యండమూరి
నంబర్
జి. రవి. కోదాడ్



మా అక్క
కూతురు
యిల్లను
శ్రీనివాస్,
అనకాపల్లి



అందం సుందరి
C/o కొంటె కోణంగి
మీనాక్షుల గొట్,
అధరాల క్రాస్,
వయ్యారం స్ట్రీట్,
దాగుడు మూతల బాద్
జి. సత్య, విశాఖ



సవాలక్ష
మందిలో
నువ్వా!
దస్తగిరి,
పాలడుగు



ప్చ్! ప్చ్!

బి.
సత్యనారాయణ,
భద్రాచలం



ఎవరైనా ట్రాప్
చేస్తారు

ప్రకాశరావు,
రాజమండ్రి



ఈ వారం ప్రశ్న

ప్రశ్న: నల్లకాసులు (బ్లాక్ మనీ) ఇచ్చి, నల్ల పూసలైనా కొనుక్కోలేని అమ్మాయి ఏం చేయాలి? పంపినవారు: ఎ.అపర్ణ: భిలాయ్

ఈ ప్రశ్నకి సమాధానాన్ని 17-12-88 తేదీ లోగా ఫోటోలతో సహా పంపగోరుతున్నాము.

ఈ శీర్షికను సమర్పిస్తున్నవారు

Guys 'n' Dolls

FASHION SENATE

RAVI MANSION, BANDAR ROAD, LABBIPET, VIJAYAWADA - 10